# ఆల్ఫాబీటా, టాప్‌గ్గిట్‌తో వీఐటీ ఒప్పందం

**అమరావతి, ఆంధ్రప్రభ:** అమరావతిలోని వీఐటీ విశ్వ విద్యాలయం అమెరికాకు చెందిన రెండు ప్రతిష్టాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం అమరావతిలోని వీఐటీ క్యాంపస్‌లో వర్చువల్ విధానంలో ఈ ఒప్పందం జరిగింది. అమెరికాకు చెందిన ఆల్ఫా బీటా ఇన్ఫర్‌మేషన్, టాప్‌గ్గిట్‌లతో డిజిటల్‌గా ఒప్పందం చేసుకున్న అనంతరం వీఐటీ వైస్ ఛాన్సలర్ కోటారెడ్డి మాట్లాడుతూ ఆల్ఫా బీటా ఇప్పటికే అనేక బ్యాంకులు, ఇతర ఫైనాన్షియల్ సేవలందిస్తుందని తెలిపారు. వీఐటీ ఏపీ బిజినెస్ స్కూల్‌తో ప్రస్తుతం ఒప్పందం చేసుకుందని దీంతో బీబీఏ ప్రోగ్రామ్‌కు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఐటీ డీన్ డాక్టర్ జయవేలు, ఆల్ఫా బీటా టెక్నికల్ ఆఫీసర్ శివ విశ్వేశరన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సత్యనారాయణప్పతో పాటు విట్ రిజిస్ట్రార్ సీఎల్వీ శివకుమార్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Thu, 04 March 2021
https://epaper.prabhanews.cc